01ATP23FF_01ATP23FF.qxd 23-02-2023 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 24 ఫిబ్రవరి 2023 పేజీలు : 04

ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

నామినేషన్ దాఖలు చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులు

- టీచర్ల ఎమ్మెల్సీ స్థానానికి 29 నామినేషన్లు
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 94 నామినేషన్లు
- స్థానిక సంస్థల కోటాకు 4 నామినేషన్లు
- నామినేషన్ల ఉపసంహరణకు 27 చివరి తేది - నేడు స్క్రూటినీ

అనంతపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త బ్యూరో: పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ స్థానానికి స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ల ఘట్టం గురువారం సాయంత్రం ముగిసింది. గురువారం రోజు టీచర్ల ఎమ్మెల్సీ స్థానానికి 12, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 33, స్థానిక సంస్థల కోటా క్రింద ఎమ్మెల్సీ స్థానానికి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. ఇప్పటి వరకు మొదటి నుండి నామినేషన్లు దాఖలైనవాటిని పరిశీలిస్తే పశ్చిమ రాయలసీమ టీచర్ల ఎమ్మెల్సీ స్థానానికి 29 నామినేన్లు, పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ఎమ్మెల్సీ స్థానానికి 94 నామినేషన్లు, స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానానికి 4 నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం ఈ నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమం ఉంటుంది.

ఈ నెల 27వ తేది వరకు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఉంటుంది. 27వ తేది సాయంత్రానికి బరిలో ఎవరు నిలిచేది తేలుతుంది. కాగా, గురువారం నామినేషన్ల దాఖలుకు చివరి తేది కావడంతో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి తమ బంధుమిత్రులతో వచ్చి నామినేషన్ వేశారు. నామినేషన్ల ఘట్టం ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

నామినేషన్ ప్రక్రియను పర్యవేక్షించిన ఎన్నికల పరిశీలకులు

- ప్రవీణ్ ప్రకాష్ ఐఏఎస్(స్థానిక సంస్థల నియోజకవర్గం), కె.సునీత ఐఏఎస్ (ఉపాధ్యాయుల నియోజకవర్గం)

ఎన్నికల పరిశీలకులకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో కడప-అనంతపురం-కర్నూలు జిల్లాలస్థానిక సంస్థల నియోజకవర్గం, ఉపాధ్యాయులనియోజకవర్గ శాసన మండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు ప్రవీణ్ ప్రకాష్ ఐఏఎస్, కె.సునీత ఐఎఎస్‌లు గురువారం నాటి నామినేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. స్థానిక కలెక్టరేట్‌కు చేరుకున్న ఎన్నికల పరిశీలకులకు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ ఐఏఎస్ పూల బొకేను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల ఉపాధ్యాయ, అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకులకు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, అనంతపురం ఆర్డిఓ మధుసూధన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రీ సర్వే పూర్తి చేసేందుకు చర్యలు : కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, జెసి

శ్రీసత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి: జగనన్న శాశ్వతభూ హక్కు, భూరక్ష పథకం క్రింద రీ సర్వే పనులను సకాలంలో పూర్తి చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ వివరించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఎ కార్యాలం నుండి వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం,రీ సర్వే, మ్యూటేషన్ తటదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి.సాయిప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పుట్టపర్తి కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, తదితరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రీసర్వే గురించి వివరిస్తూ, మొదటి విడత క్రింద 26 గ్రామాల్లో, రెండవ విడత క్రింద 29 గ్రామాల్లో రీ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక ప్రణాళిక చేపట్టి ఏప్రిల్ 15 నాటికి గ్రౌండ్ టు థింగ్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీని స్పందించిన సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి.సాయిప్రసాద్, గ్రౌండ్‌టు థింగ్ ప్రక్రియను నిర్దేశిత గ్రామాల్లో పూర్తి స్థాయిలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఐఓఎస్‌లు కృపాకర్, శాంతరాజ్, డిఐఓలు నరేంద్ర, శామ్యుల్, చంద్రశేఖర్, చిట్టిబాబు, అంజలీదేవి, మోహన్, మురళీ,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ ఏకగ్రీవానికి బ్రేక్

- బరిలో నిలిచిన టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేలూరి రంగయ్య
- వైసిపి అభ్యర్థి బోయ మంగమ్మ గెలుపు నల్లేరుమీద నడకే

నామినేషన్ వేస్తున్న టిడిపి అభ్యర్థి వేలూరి రంగయ్య

నామినేషన్ వేస్తున్న వైసిపి అభ్యర్థి బోయ మంగమ్మ

అనంతపురం, ఫిబ్రవరి 23,ప్రభాతవార్తబ్యూరో : ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీస్థానానికి బరిలో దిగిన మాజీ ఎంపి గంగాధర్ సతీమణి బోయ మంగమ్మ ఏకగ్రీవం అవుతుందని వైసిపి నాయకులు భావించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మెజారిటీ జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలు వైసిపి వైపే ఉండడంతో తమకు పోటీ ఉండదని వైసిపి వారు అంచనా వేశారు. వైసిపి అంచనాలకు బ్రేక్ చేస్తూ తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి అనుచరుడైన మాడికి మాజీ మండలాధ్యక్షులు వేలూరి రంగయ్య గురువారం నామినేషన్‌ను దాఖలు చేశారు. స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానానికి టిడిపి తరఫున వేలూరి రంగయ్య నామినేషన్ వేయడంతో స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానం ఏకగ్రీవానికి బ్రేక్ పడినట్లు అయ్యింది. గురువారం నామినేషన్ల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సంస్థల కోటాలో నామినేషన్లు వేసేందుకు వచ్చిన వేలూరి రంగయ్యను కలెక్టర్ కార్యాలయం లోపలికి పోలీసులు దగ్గరుండి తీసుకువచ్చినట్లు తెలుస్తున్నది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలు 872 ఉండగా, 30 స్థానాలలోపే టిడిపి వారు గెలిచారు. తక్కువ సంఖ్యలో టిడిపి వారు గెలవడం, మెజారిటీ జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలలో వైసిపి వారు గెలవడంతో సునాయాసంగా స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానానికి బోయ మంగమ్మ గెలిచే అవకాశం ఉంది. గెలిచే అవకాశం లేనప్పటికీ టిడిపి అభ్యర్థిగా కమ్మసామాజిక వర్గానికి చెందిన వేలూరి రంగయ్యను బరిలో దింపడమేమిటని వైసిపి నేత కె.వి.రమణ ప్రశ్నించారు. కనీసం 15 జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలు కూడా గెలవని టిడిపి వారు ఎమ్మెల్సీ స్థానానికి బరిలో ఎలా దింపారని, టిడిపి పార్టీ బిసిల పార్టీ అని చెప్పుకుంటూ బిసి అభ్యర్థికి పోటీగా ఓసి అభ్యర్థిని ఎలా బరిలోకి దించారని కె.వి.రమణ తదితర వైసిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో టిడిపి నాయకుల వాదన కూడా వేరేగా ఉంది. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ స్థానాలు చేజిక్కించుకొని జడ్పి ఛైర్మన్‌గా చమన్ సాబ్ ఎన్నికయ్యే అవకాశం ఉన్నప్పుడు వైసిపి వారు పోటీగా పైలా నరసింహయ్యను బరిలో దింపడం వాస్తవం కాదా? అని కొందరు టిడిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. అప్పట్లో తాము ఏకగ్రీవం కాకుండా అడ్డుకున్నందునే మేమిప్పుడు నామినేషన్ వేశామనిచెబుతున్న వారు కూడా ఉన్నారు. అయితే దీనికి సమాధానంగా వైసిపి వారు చెబుతున్నది ఏమిటంటే అప్పట్లో 55 శాతం టిడిపి వారు జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు ఎన్నికైతే 45 శాతం వైసిపి వారు జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు ఎంపికయ్యారని, అప్పుడు పోటీ ఇచ్చేందుకు అవకాశం ఉన్నందునే పైలానరసింహయ్యతో నామినేషన్ వేయించామని వైసిపి వారు చెబుతున్నారు. ఏది ఏమైనా స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక జరుగుతుందా? నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసే రోజుకు ఏదైనా టిడిపిలో మార్పు వస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే!

పోరాట యోధుడు రాకెట్ల తిమ్మారెడ్డి

- ఉద్యమాల్లో అతను కీలకం - కరువు నేల బాగుకోసం నిరంతర తపన
- జర్నలిస్టుగా రాణించాడు - పేదలకు అండగా నిలిచాడు
- 25న అనంతలో వర్ధంతి సభ - ముఖ్య అతితులుగా దేవులపల్లి అమర్

రాకెట్ల తిమ్మారెడ్డి (ఫైల్‌ఫోటో)

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో అతనో వ్యక్తి.. పేదల పక్షపాతి, వామపక్ష భావాల కోసం నిరంతరం తపించాడు. విద్యార్థి వామపక్ష ఉద్యమాల ద్వారా సమాజాభివృద్ధికి పేదోళ్లకు అండగా ఉండేందుకు నిరంతరం పని చేశాడు. జర్నలిస్టుగా రాణించి అనంతలో కరువు రక్కసిని పారద్రోలేందుకు సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి పెట్టే విధంగా చేసేందుకు నిరంతరం జర్నలిస్టుగా కూడా ఉడుం పట్టు పట్టారు. అతనెవరో కాదు రాకెట్ల తిమ్మారెడ్డి. జర్నలిస్టుగా విద్యార్థి ఉద్యమ నేతగా తిమ్మారెడ్డికి మంచి సంబందాలు ఉన్నాయి. సిపిఐ నేత దివంగత రాకెట్ల నారాయణరెడ్డి కుమారుడైన వై.తిమ్మారెడ్డి తన జీవితంలో తనదైన శైలిలో పనిచేసి అందరితో ప్రశంసలు అందుకున్నారు. 1956 సంవత్సరం జనవరి 26వ తేదిన పుట్టిన రాకెట్ల తిమ్మారెడ్డి 2000 సంవత్సరం ఫిబ్రవరి 11వ తేదిన అనారోగ్యంతో చనిపోయారు. రాకెట్ల తిమ్మారెడ్డి సేవలను గుర్తు చేసుకుంటూ ఈ నెల 25వ తేదిన పెద్ద ఎత్తున వర్ధంతి సభను స్థానిక లలిత కళాపరిషత్‌లో 10:30 గంటలకు నిర్వహిస్తున్నారు. జర్నలిజంపై నాడు-నేడు సమీక్ష పేరుతో నిర్వహించే ఈ సభకు ముఖ్య అతిథులుగా మీడియా నేషనల్ అడ్వైజర్ దేవులపల్లి అమర్ తదితర ముఖ్యులు హాజరవుతున్నరు. ఈ నేపథ్యంలో రాకెట్ల తిమ్మారెడ్డి గురించి పాఠకులకు వివరించేందుకు ప్రభాతవార్త ఈ కథనం ఇస్తోంది..

వై.తిమ్మారెడ్డి స్వగ్రామం రాకెట్ల (ఉరవకొండ మండలం). తిమ్మారెడ్డి తండ్రి వై.నారాయణరెడ్డి అయితే అందరూ రాకెట్ల నారాయణరెడ్డి అని పిలుస్తారు. సిపిఐ జిల్లా నేతల్లో రాకెట్ల నారాయణరెడ్డి ఒకరు. రాకెట్ల నారాయణరెడ్డి ఉరవకొండ చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజా సమస్యలపై స్పందిస్తూ కమ్యునిస్టు పార్టీ ఉద్యమానికి అప్పట్లో ఎంతో కృషి చేశారు. ఉరవకొండ ప్రాంతంలో లాండ్ సీలింగ్ కింద శివాయిసాగు భూములను ప్రభుత్వం పేదలకు పంచింది. అయినప్పటికీ కొందరు భూ స్వాములు ల్యాండ్ సీలింగ్ కింద పంచిన భూములను కూడా తమ పరిధిలో పెట్టుకుని అనుభవిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో రాకెట్ల నారాయణరెడ్డి నేతృత్వంలో ల్యాండ్ సీలింగ్ కింద పంచిన భూములను భూ స్వాముల వద్ద ఉండకుండా పేదలకు పంచాలని ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. ఈ ఉద్యమాల వల్ల దివంగత నేత ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్వయంగా వచ్చి భూ స్వాముల చేతుల్లో ఉన్న భూములను పేదలకు పంచారు. దీనికంతటికీ కారణం రాకెట్ల నారాయణరెడ్డి అని భావించి కొందరు భూ స్వాములు కుట్ర పన్ని రాకెట్ల నారాయణరెడ్డిని, కుమారుడు రవీంద్రనాథ్‌రెడ్డిని కిరాతకంగా చంపివేశారు. ఆ కేసు విషయాలు పక్కన పెడితే రాకెట్ల నారాయణరెడ్డి కుటుంబం వామపక్ష భావాలతో ముందుకెళ్లింది. రాకెట్ల నారాయణరెడ్డి తదనంతరం వారి కుమారుడు కూడా అదే మార్గంలో నడిచారు. రాకెట్ల నారాయణరెడ్డికి ఐదుగురు కుమారులు. అందులో తిమ్మారెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి కాగా, సారాబాయి అనే కూతురు కూడా ఉంది. రాకెట్ల నారాయణరెడ్డి పెద్ద కొడుకే రాకెట్ల తిమ్మారెడ్డి. తిమ్మారెడ్డి ఆధీనిలో 1970 ప్రాంతంలో డిగ్రీ పూర్తి చేశారు. కింది తరగతుల నుంచి డిగ్రీ వరకు జర్నలిస్టు చక్రాల విశ్వనాథ్ తిమ్మారెడ్డికి క్లాస్‌మెట్‌గా ఉండేవారు. డిగ్రీ చదివే రోజుల్లోనే విద్యార్థి ఉద్యమాల్లో తిమ్మారెడ్డి చురుకైన పాత్ర వహించాడు. తిమ్మారెడ్డి చదువుకునే రోజుల్లో అనంతపురంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం బలంగా ఉంది. సా్వతంత్ర్య సమరయోధుడు వికె.ఆదినారాయణరెడ్డి, ఐదుకల్లు సదాశివన్ తదితరులు లాంటి హేమా హేమీల ఆశీస్సులతో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం కళాశాలలో, విశ్వవిద్యాలయాల్లో బలపడింది. వికె.రంగారెడ్డి, దామోదర్‌ప్రసాద్, వై.విశ్వేశ్వర్‌రెడ్డి, కె.రామకృష్ణ, లాంటి విద్యార్థి సంఘ నాయకులుగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. వీటి ఉద్యమాల వెనుక రాకెట్ల నారాయణరెడ్డి కీలకంగా ఉండి వ్యూహాలు రచించారని యువతలో వామపక్ష భావాలు పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని చెబుతుంటారు. ఆ సమయంలోనే జర్నలిస్టు రఘు కిషోర్ (ఇటీవల చనిపోయారు)కు తిమ్మారెడ్డి ప్రత్యేక సూచనలు, సలహాలు ఇచ్చి వామపక్ష ఉద్యమం బలపడేందుకు కార్టూన్లు, రాతల కోసం కిషోర్‌ను

మిగాతా 4లో...

కుటుంబ సారధులే పార్టీ సారధులు కావాలి

- ప్రతి 30 కుటుంబాల బాధ్యత వారిదే - పార్టీలో చేరికలపై దృష్టి సారించండి
-పేరూరు పంచాయితీ నాయకులకు మాజీ మంత్రి పరిటాల సునీత సూచన
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలి

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త ప్రతి 30 కుటుంబాలకు పార్టీ తరుపున ఒక కుటుంబ సాధికార సారధిని నియమించాలని పార్టీ ఆదేశించిందని, ఆ దిశగా నాయకులు దృష్టి సారించాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరు పంచాయితీ తెలుగుదేశం ఆపర్టీ నాయకులతో పరిటాల సునీత సమావేశమయ్యారు. తన స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ కీలక నాయకులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కుటుంబ సాధికార సారధులను నియమించనున్నట్లు చెప్పారు. మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పంచాయితీలో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులచే ఓటు వేయించాలన్నారు. రాంగోపాల్‌రెడ్డి పులివెందులలో పార్టీ కోసం ఎంతో చేశారని, ఈ ఎన్నికల్లో వైసీపీని ఓడించి ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలని సునీత పిలుపునిచ్చారు.

సమావేశానికి హాజరైన కుటుంబ సారధులు

ఆశించిన ప్రగతి సాధించలేక... నీరుగారుతున్న పథకం లక్ష్యం

- జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకం అంతా ఓ మాయ

ఉపాదిహామి పథకం విభాగం బాగమైన మండల పరిషత్ కార్యాలయం

పామిడి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త దక్షణ భారతదేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాగా అనంతపురంను గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను మంజూరు చేస్తుండగా అభివృద్ధి పరంగా ఆశించిన ప్రగతిని సాధించలేక పోతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వలసలను నివారించి కూలీలకు ఉపాది పనులను కల్పించాలన్న ఉద్దేశ్యంతో గతంలో పనికి ఆహార భద్రత పథకం జిల్లాకు మంజూరు కాగా దాన్నికాస్త జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకంగా మార్చివేసిన అప్పటి యూపిఏ ప్రభుత్వం 2004లో జిల్లాలోని బండమీదపల్లిలో పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకం అమలులో అక్రమాలు చోటుచేసుకుంటుండటం పర్యవేక్షించాల్సిన సంబదిత అధికారయంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరించటం కారణంగా పథకం లక్ష్యం నీరుగారుతోంది. ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకం కింద ఏఏ పనులు ఎక్కడ జరుగుతున్నాయో ఆశాఖ సిబ్బందికే అవగాహన లేదని కూలీలకు పనులు కల్పించాలని ఉపాది పథకం ఉద్యోగులను ఆశ్రయిస్తే ఇంకా పనులను గుర్తించలేదని తరువాత చెబుతామని ఒక్కోసారి ఒక్కోమాట చెబుతున్నారన్న విమర్శలున్నాయి. పథకం అమలులో జరిగిన,

మిగాతా 4లో...

వివాహ వేడుకలకు హాజరైన ఉన్నం హనుమంతరాయ చౌదరి


నూతన వధువరులతో ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : మున్సిపాలిటీ కేంద్రంలో కృష్ణ మందిరంలో పాలవాయి బోయ వెంకటేషులు కుమార్తె కావ్య వెడ్స్ లక్ష్మిపతి వివాహానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ల వెంకటేషులు, అనంతపురం పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు వైపి రమేష్, డిఎన్ మూర్తి, గరికపాటి కిషోర్, గోబనపల్లి బొజ్జన్న, బోరంపల్లి నారాయణస్వామి, పాల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు వన్నూరుస్వామి, ములకనూరుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో వ్యక్తి అక్కడికక్కడే మృతి

ట్రాన్స్‌ఫార్మర్ పోల్‌పైనే ఉన్న మృతదేహం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : మండలంలోని కాపర్లపల్లి గ్రామంలో కరెంటు లైన్ రిపేరీ చేసే సమయాన గొల్ల నల్లప్ప (32) తండ్రి లేట్ రామకృష్ణ అను వ్యక్తి ట్రాన్స్‌ఫార్మర్ ఎ క్కి ఉండగా, అదే గ్రామానికి చెందిన ఎర్రిస్వామి సన్/ఆఫ్ రామాంజినేయులు అనువ్యక్తి మృతుడికి ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేసే ముందు నీకు ఫోన్ చేసి చేస్తాను అని చెప్పి మరచి పోయి, ఫోన్ చేసి చెప్పకుండా కరెంటు ఆన్ చేసినందున విహెచ్, గొల్లనల్లప్పకు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాడు. శము ట్రాన్స్‌ఫార్మర్ పోలోపైనే ఉండిపోయింది.

గృహసారధులే వైకాపాకు రథసారధులు

-ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్‌ఇక్బాల్

మాట్లాడుతున్న ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్

లేపాక్షి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : గృహ సారధులే వైకాపాకు రథసారధులని ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన లేపాక్షిలోని ఆర్‌జెహెచ్ ఫంక్షన్‌హాల్‌లో మండల కన్వీనర్ నారాయణ స్వామి ఆధ్వర్యంలో గృహ సారధులకు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడానికి గృహసారధులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి తెలియచేయాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అర్హత ప్రమాణికంగా పలు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నెరవేరుస్తున్నారని దాదాపు ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని, మాట ఇస్తే నెరవేరుస్తాడు అన్న నమ్మకం ప్రజల్లో వుందని పేర్కొన్నారు. ఇదే నినాదంతో గృహసారథులు ప్రజల దగ్గరకు వెళ్లాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ పాలన వైఎస్ఆర్ పాలనకు తేడాలు ప్రజలకు వివరించాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచు ఆదినారాయణ, వైస్ఎంపిపి లీలావతి, మండల సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న గృహసారథులు

పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తా

- పెరుగు పాళెంపంచాయితీ సర్పంచు తీన్మార్ తిమ్మరాజు

పెరుగు పాళెంపంచాయితీ సర్పంచు తీన్మార్ తిమ్మరాజు

శెట్టూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : వైఎస్ఆర్‌సిపి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని వైఎస్ఆర్‌సిపి సేవాదళ్ అధ్యక్షులు తీన్మార్ తిమ్మరాజు పేర్కొన్నారు. నాపై నమ్మకంతో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, రాష్ట్ర, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్‌కు రుణపడి ఉంటానని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేర్చేందుకు వైఎస్ఆర్‌సిపి నాయకుల సహకారంతో ముందుకు వెళ్తామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారనరి ప్రస్తుత రాబోయే ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే మా లక్ష్యం అని ఆయన తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తులు దోపిడి

బాధితుడు గోవిందప్ప

బెలుగుప్ప, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : మండల పరిధిలో ఇరుపాపల్లి రోడ్డు పక్కన శెట్టూరు మండలంలో మైలేపల్లి గ్రామానికి చెందిన గోవిందప్ప అనే వ్యక్తి మొక్కజొన్నలను కొనడానికి కళ్యాణదుర్గం నుంచి వస్తుండగా ఇద్దరు ద్విచక్ర వాహనంపై వచ్చిన మాస్కులు ధరించి వ్యక్తులు ఆయన రోడ్డు పక్కన ఉన్న బంకు వద్ద నిలిపించి మేమే పోలీసులమని బెదిరించి అతని వద్ద నుంచి 37వేలు తీసుకుని పరారయ్యారు. అతడు బెలుగుప్ప పోలీస్‌స్టేషన్‌లో సిఐ శేఖర్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు చేసిన వెంటనే బెలుగుప్పలో ఉండే పోలీసులు కళ్యాణదుర్గం వైపుకు తరలించారు. అక్కడ దొరుకుతారని సిసి కెమెరాలను పరిశీలించినా కనపడలేదని పోలీసులు తెలిపారు. బాధితుడు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేస్తామని తెలిపారు.

ఘనంగా ఎర్రన్నాయుడు జయంతి వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ స్థాయికి తీసుకెళ్లిన, లోక్ సభలో రాష్ట్రప్రయోజనాల కోసం తెలుగువారి ప్రతినిధిగా నిలిచిన ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా కళ్యాణదుర్గం టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు ఘన నివాళులు అర్పించారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

ఎర్రన్నాయుడు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి తిమ్మప్ప

- మౌలిక సదుపాయాలు సమకూర్చండి : విద్యార్థులు

విద్యార్థులను విచారిస్తున్న మండల విద్యాధికారి తిమ్మప్ప

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : మండల పరిధిలో బడి మానివేసిన బాలికలకు విద్యాభ్యాసం నేర్పించడానికి మండల కేంద్రంలో కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 180 మంది విద్యార్థులు, 40 మంది ఇంటర్ విద్యార్థులు విద్యభ్యాసం పొందుతున్నారు. వీరికి ఆహారం, తాగునీరు, మూడు జతల దుస్తులు, ప్రతినెలా సోపు, ఆయిల్ డబ్బులు ఇవ్వాలని చట్టం ఉంది. విద్యార్థులకు నాణ్యత తగ్గిన ఆహారం, ప్రతినెలా సోప్ అండ్ ఆయిల్ డబ్బులు అందడం లేదని, విద్యార్థినీల తల్లిదండ్రుల నుంచి మండల విద్యాధికారి తిమ్మప్పకు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరుకు గురువారం ఎంఈఓ తిమ్మప్ప కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినీలను విచారించారు. విచారణలో అన్నం నాణ్యత ఉందా లేదా, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఉందా, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేడయానికి ఫిర్యాదు బాక్సు ఉందా, అత్యవసర సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులకు మాట్లాడానికి సౌకర్యం ఉందా, విద్యార్థులకు ప్రతి నెల అ ందవలసిన సోపు అండ్ ఆయిల్ డబ్బులు అందుతున్నాయా లేదా అవసరమైన అచ్చు పుస్తకాలు, నోట్ పుస్తకాలు విద్య బోధనకు సంబంధించి అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఉన్నారా లేరా అని విచారణ చేయగా విద్యార్థులు సోప్ అండ్ ఆయిల్ డబ్బులు అందడం లేదని పాఠశాలలో ఫిర్యాదు బాక్సు లేదని, మరుగుదొడ్లు ఉన్నా నీరు లేక నిరుపయోగంగా మారుతున్నాయని, తల్లిదండ్రులతో మాట్లాడే సమయంలో ఉపాధ్యాయులు పక్కలోనే ఉంటున్నారని, మా సమస్యలు, బాధలు తల్లిదండ్రులకు చెప్పే వీలు లేకుండా పోతోందని ఎంఈఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కనీసం ఫోన్ ద్వారా తల్లిదండ్రులను మాట్లాడే సమయంలో ఒంటరిగా ఒకగది ఏర్పాటు చేయాలని విద్యార్థినీలు కోరారు. భోజన సమయంలో మొదటి సారి మాత్రమే అన్నం, కూర దొరుకుతోందని, రెండోసారి అడిగితే లేదని సమాధానం చెబుతున్నట్లు విద్యార్థులు ఎంఈఓకు ఫిర్యాదు చేశారు. పై విషయమై ఎంఈఓ తిమ్మప్ప మాట్లాడుతూ.. క్షుణ్ణంగా పరిశీలించి, విచారించి జిల్లా అధికారులకు తెలియజేస్తామని వారు తెలిపారు.

లేపాక్షిలో ఓ దినపత్రిక ప్రతులు దగ్ధం

దినపత్రిక ప్రతులు దగ్ధం చేస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : అడ్డగోలు రాతలకు నిరసనగా మండల కేంద్రమైన లేపాక్షిలో గురువారం ఓ ప్రముఖ దినపత్రిక ప్రతులను వైసిపి కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించి అనంతరం తెలుగుదేశం పార్టీకి వ్యతిరేక ంగా నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టాభిని వైకాపా చిత్రహింసలకు గురిచేస్తోందని పోలీసులచే టిడిపి నాయకుడు పట్టాభిపై నిస్కారణంగా కేసులు బనాయించే విధంగా చేస్తోందని అడ్డగోలు రాతలు రాయడంతో వైకాపా నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పత్రికకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆ దినపత్రిక ప్రతులను రహదారిపై దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ టిడిపి నాయకుడు పట్టాభిని పోలీసులు చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు పాత ఫోటోలను వార్తకు అతికించి రాయడంలో ఆంతర్యమేమిటన్నారు. ఇకపై ఇలాంటి అడ్డగోలు రాతలు రాస్తే వైకాపా కార్యకర్తలే ఆ పత్రికకు పత్రిక యాజమాన్యానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, సర్పంచు ఆదినారాయణ, నిసార్, డీలర్ నరస, సోమశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

వైకాపా జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా లోకేష్

వాల్మీకి లోకేష్

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : సత్యసాయి జిల్లా వైకాపా జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా హిందూపురం పట్టణానికి చెందిన వాల్మీకి లోకేష్, జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షునిగా శ్రీకాంత్‌గౌడ్‌లను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వైకాపా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా తనను ఎన్నుకున్నందుకు ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్, జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణ, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వాల్మీకి లోకేష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజలో పాల్గొన్న నాయకులు

హిందూపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : పట్టణంలోని ఐదులాంతర్ల సర్కిల్‌లో గురువార ం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం నిర్మాణానికి మున్సిపల్‌చైర్‌పర స్ఎన్ ఇంద్రజ, టిడిపి సీనియర్ నాయకులు జెఇ వెంకటస్వామి, తదితరులు భూమిపూజ నిర్వహించారు. కాగా గతంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆలయం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ స్థలానికి ఆనుకుని మరుగుదొడ్ల నిర్మాణం ఏర్పాటు చేసే ఆలోచన విరమించుకోవాలని చైర్‌పర్సన్‌ను నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా గౌరవాధ్యక్షులు చారుకీర్తి, రాయల్ గోపాల్, ఆదర్శ్‌కుమార్, రమేష్‌రెడ్డి, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులో ఉద్యోగం సాధించాలి - మధు ప్రసాద్

అగళి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : కళాశాలలో చదువుతున్నప్పుడే బ్యాంకు ఉద్యోగాలపై దృష్టి సారించాలని, కర్ణాటక బ్యాంకు అధికారి మధుప్రసాద్, శివశంకర్ తెలిపారు. అగళి కెజిఎ గుప్తా కళాశాల విద్యార్థులకు గురువారం బ్యాంకు ఉద్యోగం, విధులు నిర్వహణ, ఖాతాల ఏర్పాటు, తేది, డిపాజిట్లు, వడ్డీరేట్లు తదితర విషయాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాబోవు రోజుల్లో బ్యాంకు ఉద్యోగులుగా మీరు మారాలంటే ఇప్పటి నుంచి కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. వీరి వెంట ప్రిన్సిపాల్ రఘురామ్, ఉప ప్రిన్సిపాల్ రఘు, కెజిఎ గుప్తా కళాశాల కార్యదర్శి శ్రీనివాస్, అధ్యాపకులు ఉన్నారు.

వైసీపీ బీసీ, పంచాయతీరాజ్ విభాగాల జిల్లా అధ్యక్షులుగా..

సి.పి.వీరన్న, యం.బసవరాజు నియామకం

సి.పి.వీరన్న

యం.బసవరాజు

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : ఉరవకొండ నియోజవర్గానికి చెందిన సి.పి.వీరన్న, యం.బసవరాజు వైసీపీ బీసీ, పంచాయతీరాజ్ విభాగాల జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ఉత్తర్వులు వెలువరించింది. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు విలేఖరులతో మాట్లాడుతూ తమపై నమ్మకముంచి జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో అప్పగించిన అత్యంత కీలకమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అనుబంధ శాఖలను మరింత పటిష్టం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

అభినవ అంబేద్కర్, పూలే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి

-విలేఖరుల సమావేశంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిలో అభినవ అంబేద్కర్, జ్యోతిరావు పూలే కనిపిస్తున్నారని చిన్న వయసులో ఆయన రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు చేస్తూ దేశానికే మార్గనిర్దేశకునిగా సూర్చినిస్తున్నారని ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, ఆమిద్యాల పీఏసీఎస్ చైర్మెన్ బి.తేజోనాథ్, ఎంబీసీ, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.గోవిందు, టౌన్ బ్యాంకు అధ్యక్షులు సాదు కుళ్లాయిస్వామి, జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ మీరాన్‌బాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అన్నివర్గాలకు పెద్దపీట వేస్తున్నారని 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 మంది బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ఒక ఎస్టీ మిగిలిన నాలుగుస్థానాలు అగ్రవర్ణాలకు కేటాయిస్తూ గొప్ప సంఘసంస్కర్తగా నిలిచారన్నారు. అన్ని సామాజికవర్గాలు రాజకీయంగా ఎదగాలన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, గొప్ప సామాజిక వేత్త జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ఆయన పాలన సాగిస్తున్నారన్నారు. జగన్ ఆశయాలకు అనుగుణంగా ఉరవకొండ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సమ న్యాయం పాటిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మరొకమారు జగన్‌ను సీయం చేసుకుంటే రాష్ట్రం, ప్రజలు ఎంతో అభివృద్ధి చెందుతారన్నారు. ఈ సమావేశంలో జేసీఎస్ మండల కన్వీనర్ బి.ఆసీఫ్, టౌన్ బ్యాంకు డైరెక్టర్ యం.ఎర్రిస్వామి, సచివాలయం-5 కన్వీనర్ నిర్మల, ఎంఎల్ఓ యం.ఓబులేసు, నాయకులు బుక్కిట్ల క్రిష్ణమూర్తి, కురుబ చిన్న భీమ, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి

టిడిపి నాయకులు ప్రచారం చేస్తున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : రాష్ట్రంలో నిరంకుశంగా పరిపాలిస్తున్న సైకో ఎ ాలన అంతమొందించి రాష్ట్రాభివృద్ధి దృష్ట్యా సైకిల్ పాలన రావడానికి ప్రజలు కృషి చేయాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బండగేరి, భారీ ఇమాం మకానం ప్రాంతం, పైమాలవాడ, బెస్తవీధి ప్రాంతాల్లో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకుంటున్న జగన్ ప్రభుత్వం నిబంధనల పేరుతో నామమాత్రంగా పథకాలను అమలు చేస్తూ ప్రజలను మోసగిస్తోందన్నారు. తేదేపా అమలు చేస్తున న్న పథకాలను అటకెక్కించారన్నారు. మూడున్నర సంవత స్రాల కాలంలో 7 మార్లు విద్యుత్ చార్జీలు పెంచారని, నిత్యావసరవస్తువుల ధరలు మూడింతలు పెరిగాయని పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల గురించి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఒక్కఛాన్స్ అని గద్దెనెక్కిన ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసిందని విమర్శించారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజావ్యతిరేక విధానాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. రాబోవు ఎన్నికల్లో తేదేపాను ఆదరించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జ్ హరినాథ్‌గౌడ్, పట్టణ కన్వీనర్ రవిశంకర్‌గౌడ్, టౌన్‌బ్యాంకు అధ్యక్ష, ఉపాధ్యక్షులు అబ్దుల్‌జిలాన్, కృష్ణ, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్‌చాదరి, రియాజ్, పులికొండ, జిలాన్, నెట్టికంటి, రామాంజి, వార్డు ఇన్‌చార్జ్ సుధాకర్, ఆర్‌బి పురుషోత్తం, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 1వ తేదీ నుంచి ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె

మార్చి 1వ తేదీ నుంచి జరిగే సమ్మె గురించి గోడపత్రికలు విడుదల చేస్తున్న జిల్లా ఎన్‌జీవోల సంఘం నాయకులు

బళ్లారి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త ; రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వివిధ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌జీవోల సంఘం తీర్పు మేరకు మార్చి 1వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు, జిల్లా ఎన్‌జీవోల సంఘం అధ్యక్షుడు ఎం.శివాజీరావు, జిల్లా కార్యదర్శి జి.కె.రామకృష్ణలు తెలిపారు. బళ్లారిలో గురువారంనాడు పత్రికాగోష్ఠిలో మాట్లాడిన వారు 2006 నుంచి ఇప్పటివరకు 2.60 లక్షల మంది ఉద్యోగులు పెన్షన్ యోజన ప్రయోజనం పొందలేకపోయారని, దీనివల్ల వారందరూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఇది ఉద్యోగుల భవిష్యత్‌కు ఆందోళనకరంగా ఉన్నదని, దేశంలో ఛత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాల్లో ఈ పెన్షన్ యోజనను ఉపసంహరించుకున్నారని, కర్ణాటకలోనూ దీనిని ఉపసంహరించి ఉద్యోగులకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జీతభత్యాల పెంపులోనూ రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఆలోచించిన వారు 7వ వేతన కమిషన్‌ను కొన్ని సంవత్సరాల క్రితమే జారీలోకి తీసుకురావాలని, 2023-24 బడ్జెట్‌లో దీని ప్రస్తావన తీసుకురాలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మార్చి 1వ తేదీ నుంచి తాము నిరవధిక సమ్మెను చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా వివిధశాఖల్లో పనిచేసే ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగి కూడా మార్చి 1 నుంచి విధులకు గైర్హాజరవడం ద్వారా నిరవధిక సమ్మెకు మద్దతునివ్వాలని, సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బళ్లారి జిల్లాలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు మొదలుకొని ఉద్యోగులు ఎవరూ ఆఫీసులకు వెళ్లకూడదని నాయకులు శివాజీరావు, జి.కె.రామకృష్ణలు వివరించారు. ఈ సందర్భంలో సంఘం నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కోర్ కమిటీ సభలో అమిత్‌షా నాయకులకు క్లాస్

కేంద్రమంత్రి అమిత్‌షా

బళ్లారి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త ; బళ్లారి జిల్లా సండూరులో జరిగిన విజయసంకల్ప సమావేశం అనంతరం జాతీయ బీజేపీ నాయకుడు, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా నేతృత్వంలో సండూరు పట్టణంలోని ఓ ప్రయివేట్ భవనంలో గురువారంనాడు బీజేపీ కోర్ కమిటీ సభ జరిగింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి బళ్లారి జిల్లాలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కమలాన్ని తిరిగి వికసించేలా ఎన్నికల రణతంత్రం రూపొందించేందుకు జరిపిన సభలో కేంద్ర మంత్రి అమిత్‌షా సుధీర్ఘ మంతనాలు జరిపారు. సభలో మాట్లాడిన అమిత్‌షా సమయం లేదు మిత్రులారా... ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించాలని, ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు, ఆయా జిల్లా, తాలూకాలు,పార్టీ విభాగాల పదాధికారులు చురుగ్గా పర్యటనలు చేపట్టి రెండు, మూడు గ్రామాలకు ఒక క్లస్టర్ నిర్మించాలని, క్లస్టర్ ద్వారా బీజేపీ ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలు తెలుసుకుని నివారణకు ప్రయత్నం చేయాలని, ప్రతి అసెంబ్లీ క్షేత్రంలో యువమోర్చా కార్యకర్తలు బైకుల ద్వారా ప్రచారం నిర్వహించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జనపర సంక్షేమ యోజనలను ప్రజలకు తెలియజెప్పే కార్యాన్ని తక్షణం అమలు జరిగేలా చూడాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళామోర్చ బృందాన్ని ఏర్పాటు చేయాలని, స్వసహాయ సంఘాల స్త్రీ శక్తి గ్రూపులను కలిసి ప్రభుత్వ యోజనలను వివరించి చెప్పాలని పేర్కొన్నారు.

- కోర్ కమిటీ సభలో కేఆర్‌పీపీ పార్టీ గురించి చర్చ

కోర్ కమిటీ సభలో మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి స్థాపించిన కళ్యాణరాజ్య ప్రగతిపక్ష (కేఆర్‌పీపీ) గురించి ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలిసింది. కేఆర్‌పీపీ పార్టీపై ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, గంగావతి ఎమ్మెల్యే పరణ్ణమునవళ్లితో అమిత్‌షా ప్రత్యేక చర్చ జరిగినట్లు, చీరలు, డబ్బు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో పార్టీకి ఇబ్బంది కలుగుతుందని, దీనిని నియంత్రించాలని అమిత్‌షా వద్ద వీరిద్దరూ విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. కేఆర్‌పీపీ పార్టీ నుంచి బళ్లారిలోని గానీ, గంగావతిలోగానీ సమస్య తలెత్తదని, వారిద్దరూ అమిత్‌షాకు తెలిపినట్లు, తన మరదలు తనకు తనపై పోటీకి నిలబడినా, తాను ధైర్యంగా ఎదుర్కొంటానని ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి అమిత్‌షాకు వివరించినట్లు తెలిసింది. ఎమ్మెల్యేల నుంచి సమాచారం పొందిన అమిత్‌షా ఇందుకు తాను ఉన్నానని, దేనికీ వెనకాడవద్దని, ఎన్నికల్లో మీ గెలుపు ఉండి తీరాలని, పార్టీని, పార్టీ కార్యకర్తలను సంఘటితం పరిచి ఎన్నికల రంగ

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి.. అభివృద్ధికి పాటుపడండి

- పట్టభద్రులను కోరిన తెలుగుయువత, టిపిడబ్ల్యూ నేతలు

పామిడి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

టిడిపి పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని తాడిపత్రి నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి నారాయణరెడ్డి, టిపిడబ్ల్యూ సభ్యుడు సోము, కృష్ణగోపాల్‌రెడ్డి పట్టబద్రులను కోరారు. టిడిపి ఎమె ల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలంటూ గురువారం తాడిపత్రి నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి నారాయణరెడ్డి, టిపిడబ్ల్యూ సభ్యుడు సోము, కృష్ణగోపాల్‌రెడ్డి పామిడి పట్టణంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈమేరకు వారు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్, సరస్వతీ విద్యామందిరం, శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయులను కలిసి మీ అమూల్యమైన ఓటును భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి వేసి ఆయన గెలుపులో బాగస్వాములు కావాలని కోరుతూ వారితో ఎన్నికల ప్రక్రియపై చర్చలు జరిపారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలుపొందిన వెన్నపూసల గోపాల్‌రెడ్డి సాధించిన ప్రగతి శూన్యం అంటూ కేవలం తన స్వప్రయోజనాల కోసం అధిక ప్రాధాన్య తను ఇచ్చారని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. భవిష్యత్తు టిడిపిదేనని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపడుతారని తెలియజేస్తూ రాయల సీమ ప్రాంతానికి చెందిన అన్ని వర్గాల సమస్యలపై టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అపార అనుభవాన్ని ఘడించిన అందువల్ల విద్యావంతులు చైతన్యమై ఆయనను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపు నిచ్చారు.

భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించటాని లెక్చరర్స్‌ను కోరుతున్న దృశ్యం

ఎస్కేయూ మృత్యుంజయ హోమం నిలుపుదలపై విద్యార్థి సంఘాల హర్షం

అనంతపురం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త బ్యూరో

ఎస్కేయూలో మృత్యుంజయ హోమంనిర్వహిస్తున్నాం చందాలివ్వండంటూ విసి, రిజిస్ట్రార్లు విడుదల చేసిన సర్క్యులర్‌పై విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. దీంతో ఎస్కేయూ పాలక వర్గం ఎట్టకేలకు మృత్యుంజయ హోమం రద్దు చేస్తున్నట్లు గురువారం మరో సర్క్యులర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్ యువై, ఎఐవైఎఫ్, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ..యూనివర్సిటీలో మృత్యుంజయ హోమాన్ని నిలుపుదల చేయడంపై పాలక వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. యూనివర్సి టీలో కులమతాల కతీతంగా అన్ని వర్గాల విద్యార్థులకు చేయూతనందించాలని కోరారు. విశ్వవిద్యాలయంలో మూఢ నమ్మకాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు.

భవిష్యత్‌లో మృత్యుంజయ హోమం లాంటి కార్యక్ర మాలు నిర్వహిస్తే విద్యార్థి సంఘాలు చూస్తూ ఊరుకో మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్‌బాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు కుళ్లాయిస్వామి, చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి పరమేష్, యన్ఎస్‌యువరాష్ట్ర కార్యదర్శి యనమల నరేష , బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్‌యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యనిర్వహక కార్యదర్శి ఉమా మహేష్, నాయకుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

బెస్తలకు రాజకీయ హోదా కల్పించాలి

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

గంగపుత్ర ఉపకులము అయిన బెస్తకులాన్ని కేవలం ఓటుబ్యాంకుగానే వాడుకుంటున్నరని, బెస్తలకు రాజకీయ హోదా కల్పించాలని బెస్త సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వమించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కె.వి రమణ కార్యాధర్శి భాస్కర్, మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఉపాధ్యాక్షులు గంగప్ప, గిరిధర్, రాజేష్, నారాయణ స్వామి, రమేష్, నాగేంద్ర, నాగరాజు, రామాంజినేయులు హాజరై మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్రు లకు ఎంత పెద్దపీట వేసిందో, అంతే పెద్ద ఎత్తున రాయలసీమ బెస్తలను నిర్లక్ష్యం చేస్తుందని బెస్తలు భాదప డుతున్నరన్నారు. ముఖ్యమంత్రి దేశచరిత్రలో గంగపుత్రులకు ఎప్పుడులేని విధంగా 6కార్పోరేషన్లు, 3ఎమ్మెల్సీలు, 1ఎంపీ, ఒకమంత్రి పదవిని ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రిది అని, అయితే రాయలసీమ ప్రాంతంలో గంగపుత్ర ఉపకులము అయిన బెస్త కులాన్ని అన్ని రాజకీయ పార్టీలు కేవలం ఓటు కోసము మాత్రమే వాడుకుంటున్నారని, వారికి చట్టసభల్లో ప్రాతినిత్యం కల్పించిన పాపాన పోలేదన్నారు. రాయలసీమలో వున్న యావత్ బెస్త కులస్థులను ఏకం చేసేందుకు గ్రామస్థాయి నుంచి సంఘాన్ని పటిష్టం చేయడం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీల దృష్టికి బెస్తల సమస్యలను తీసుకుపోవడానికి, తమజాతికి జరుగుతున్న ఆన్యాయాన్ని అరికట్టగలిగిన పార్టీలకు అండగా నిలవడానికి బెస్త గర్జన చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బెస్తలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ప్రాదాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎస్కేయూలో 24వ తేది జరుగు మృత్యుంజయ హోమం కార్యక్రమం నిలుపుదల

ఎస్కేయూ,

ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎస్ఎస్‌యుఐ, ఎఐవైఎఫ్, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైఖ్య ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. యూనివర్సిటీలో మృత్యుంజయ హోమం కార్యక్రమాన్ని నిలుపుదల చేసినందుకు యూనివర్సిటీ పాలక వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీలో ఇప్పటికైనా విసి విద్యార్థుల శ్రేయస్సు ఆలోచించాలని యూనివర్సిటీకి విద్యార్థులు ఎలా తీసుకురావాలని ఆలోచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు కుళ్లాయిస్వామి, చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, యన్ఎస్‌యువ రాష్ట్ర కార్యదర్శి యనమల నరేష్, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఏఐవై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్, నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

గాడిదలను సంరక్షించాలి : సి.నాగభూషణం డిమాండ్

అనంతపురం అర్బన్,

ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామంలో జాతీయ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అంతరించిపోతున్న గాడిదల విషయం ఈమధ జరిగిన చర్చలో రజక సంఘం నాయకులు నాగభూషణం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో, పట్టణాలలో రజక వృత్తి మీద ఆధారపడి లక్షలాది మంది జీవిస్తున్నారని వారికి జీవనాధారమైన గాడిదలు ఇప్పుడు అంతరించిపోయాయని వాపోయారు. గాడిదలు అందరించిపోవడానికి ప్రధానంగా పట్టణాల్లో, గ్రామాలలో గాడిదలు మేపుకోవడానికి స్థలాలు లేకపోవడంతో ఈ సమస్య వచ్చిందని, కావున ప్రభుత్వం ఇప్పటికైనా రజకులకు కొంత ప్రభుత్వ భూములను ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మీరు సూచించిన సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

మాట్లాడుతున్న సి.నాగభూషణం

ఎస్కేయూనివర్సిటీలో జరిపే మృత్యుంజయ హోమం ఆపాలి - విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న డిమాండ్

అనంతపురం న్యూటౌన్,

ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

అజనంతపురం జిల్లా ఎస్కేయూలో జరుప తలపెట్టిన మృత్యుంజయ హోమంను వెంటనే ఆపాలని ఇటువ ంటివి చదువకుంటున్నటువంటి విద్యారి ్థని, విద్యార్థులలో లేని పోని అనుమానా లకు తావిచ్చినట్లు అవుతుందని ఇటు వంటి హోమాలు నిర్వహజంచాలని విసి, రిజిస్ట్రార్లు చెప్పడం హేయమై నటువంటి చర్యగా విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. యూనివర్శి టీలోనూ విశ్వవిద్యాలయాల్లోనూ అన్ని వర్గాలకు అన్ని మతాలకు అన్ని కులాలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు ఉంటారని అటువంటి విశ్వవిద్యాల యాల్లో ఇలాంటి హోమాలు చేయడం విద్యార్థిని విద్యార్థుల మనోభావాలు దెబ్బతీసినట్లు అవుతుందని తక్షణమే ఇటువంటివి పాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న

సీఎం జగనన్నతోనే సామాజిక న్యాయం

అనంతపురం న్యూటౌన్,

ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సామాజిక న్యాయం చేకూరుతుందని జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ ఎల్ఎం. ఉమామోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం మాట్లాడుతూ... రాష్ట్రంలో 18 స్థానిక సంస్థల ఎ మ్మెల్సీ స్థానాలకుగాను 12 స్థానాలను బిసి సా మా జిక వర్గాలకు కేటాయించి మరొకమారు ముఖ్య మంత్రి బిసిల పట్ల తనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నార న్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీలతోపాటుగా మహి లను అదేరీతి లో మునుపెన్నడూ లేని విధంగా ఆదరించి బిసి, ఎస్సీ, ఎస్టీ మహిళా సాధికారత అంటే ఏమిటో చూపిం చాడన్నారు. అదే విధంగా జగనన్న ఆశయాలు దిగ్విజయంగా కొనసాగాలంటే మనము అందరం రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల గ్రాడ్యుయేట్, టీచర్స్, స్థానిక సంస్థల కోట ఈ మూడింటిలో పోటీ చేయబోయే వి.రవీంద్రరెడ్డిని, రామ చంద్రారెడ్డిని, మంగ మ్మలకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎల్ఎం.ఉమా మోహన్‌రెడ్డి

అప్పర్ భద్ర ప్రాజెక్టును వ్యతిరేకిద్దాం

- రాయలసీమ నికర జలాలను కాపాడుకుందాం

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశా లలో విద్యార్థుల సమక్షంలో, లెక్చరర్ల చేతులు మీదుగా అప్పర్ భద్ర ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ, పాదయాత్రకు సంబంధించిన కర పత్రాలు విడుదల చేయడం జరిగి ంది. ఈ సందర్భంగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు సీమ కృష్ణ, రవింద్రనాయక్,నాగభూషణ్, సంతోష్‌లు మాట్లాడుతూ.. నికర జలాల పరిం క్షణకు కలిసి వచ్చే ప్రజా సంఘాల, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో రా యలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో తుంగభద్రపై ఆధారపడి కొనసా గుతున్న హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, ఆర్డిఎస్, కెసి కాలువల నికర జలాల పరి రక్షణ ఈ నెల 25న పాదయాత్ర రాజోలి బండ నుంచి రిక్రియేషణ్ క్లబ్ గ్రౌం డ్ ఆధోని వరకు రాయలసీమ స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి రాజ శేఖ ర్‌రెడ్డి పాదయాత్రతో రిక్రియేషన్ మైదానంలో రాయలసీమ ప్రజాప్ర దర్శనతో 28న ముగుస్తుందని అన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు కడితే రాయ లసీమ ఎడారిగా మారుతుందన్నారు. రాయలసీమలో సాగు నీరు కూడా ఉండన్నా రు. అన్ని పార్టీలు కలిసొచ్చి అప్పర్‌భద్రను వ్యతిరేకిద్దామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, హరినాయుడు, బజారి తదితరులు పాల్గొన్నారు.

కెజిబివి ఉద్యోగుల సమస్యలపై కెజిబివి సెక్రెటరీని కలిసిన వెంకటేశ్వరరావు

అనంతపురం న్యూటౌన్,

ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

విజయవాడలో ఎమ్మెల్సీ ఐవి కెజిబివి సెక్రెటరీ రవీంద్రా రెడ్డితో ఉద్యోగుల సమస్యలను వివరించడం జరిగింది. కెజిబివి ఉద్యోగుల్లో జీతాలపెరుగుదల విషయంలో చాలా అసంతృప్తిగా ఉన్నారని, వాటిని సవరించాలని కోరా రు. మహిళా ఉద్యోగులకు మెడికల్ లీవ్‌లు ఇవ్వాలని స్పెషల్ క్యాజువల్ లీవులు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా కెజిబివి ఉద్యోగులు అత్య వసర పరిస్థితుల్లో రెండు రోజులు మించి సెలవు పెట్టుకుంటుంటే వారి జీతంలో కోత విధిస్తున్నారని, వారి వ్యక్తి గత సెలవులు ఉన్నప్పటికీ వాళ్లకు జీతాలు కట్ చేయడం అన్యాయమన్నారు. ఈ విషయాలపై కెజిబివి జెఎస్ అనంతపురం జిల్లా డిఈఓతో మాట్లాడటం జరిగింది.



వినతిపత్రం అంజదేస్తున్న దృశ్యం

ఎన్నికలలోఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వద్దు

- ఎన్నికల అడ్వైజర్ పోలా భాస్కర్

రాప్తాడు,

ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఎన్నికలలో చిన్న పొరపాట్లు కూడా తావ్వివద్దని కడప- అనంతపురం-కర్నూలు ఎన్నికల అడ్వైజర్ పోలా భాస్కర్ అధికా రులకు సూచించారు. మండల కేంద్రంలోని గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ముందస్తు ఎన్నికల ఏ ర్పాట్లపై ఎన్నికల రిసె ప్షన్ కౌంటర్ల కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కడప కర్నూ లు అనం తపురం ఎన్నికల అడ్వైజర్ పోలా భాస్కర్ మాట్లాడుతూ.. అధికారులు ఎన్నికల నియమావలిని తప్పనిసరిగా పాటించాలని రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో లైటింగ్ ఏ ర్పాట్ల చేయమని అధికారులను ఆదేశించారు. అధికా రులు ఎన్నికలు బాద్యతా యుతంగా నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు నరసింహులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అడ్వైజర్ పోలా భాస్కర్

మైనార్టీల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా..

- మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా సైఫుల్లా బేగ్ నియామకం

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మైనార్టీల అభ్యున్నతికి చేస్తున్న కృషిని ముస్లిం మైనార్టీ వర్గాల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని నూతనంగా నియమితులైన వైకాపా మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ పేర్కొన్నారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా సైఫుల్లా బేగ్ మీడియాతో మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేసిన జిల్లామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సహకరించిన అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులకు ఈ సం దర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా పని చేసిన తనకు తన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షునిగా నియమించిన పార్టీ అది, స్థానం నమ్మకాన్ని వమ్ము చేయబోనన్నారు. గత టీడీపీ పాలనలో ముస్లిం మైనా ర్టీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటే నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మైనార్టీల సంక్షేమానికి, రాజకీయ అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎంగా మండలి ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పద వులతోపాటు అనేక రాజ్యంగ బద్ద పదవులు, నామినేటెడ్ పదవల్లో ముస్లిం మైనార్టీలకు ముఖ్యమంత్రి ప్రాధాన్యత కల్పించారన్నారు. అదే స్ఫూర్తితో అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో మేయర్‌గా, మార్కెట్ యార్డు చర్మన్‌గా, వక్ఫ్‌బోర్డ్ జిల్లా ప్రెసిడెంట్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ పద వులతోపాటు నగరంలో 10 మందికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కార్పోరేటర్లుగా అవకాశం కల్పించారన్నారు. ముస్లింల అభ్య న్నతికి వైకాపా పాలనలో జరిగిన మేలును ముస్లిం మైనార్టీలకు వివరించి 2024 ఎన్నికల్లో జిల్లాలోని వైసీపీ అభ్యర్థుల విజయానికి దోహద పడేలా పని చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కాగా వైసీపీ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా ఎన్నికైన సైఫుల్లా బేగ్‌ను పలువురు నేతలు కలిసి అభినందనలు తెలియజేశారు.

మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్

వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి నియామకం

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురంకు చెందిన ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీకి చెందిన ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం చేస్తున్న కృషిని గుర్తించిన వైసీపీ అధిష్టానం జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా నియమిస్తూ ఆ పార్టీ అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమించారు. జిల్లాలో ప్రతియేటా సంక్రాంతి పర్వదినాన పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు పార్టీ పటిష్టత కోసం యువజనుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డిని యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమించడం ద్వారా యువతలో పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి దోహదపడే అవకాశ: ఉందని పార్టీ నేతలు బావించారు.

కాగా తనను జిల్లా యు వజన విభాగం అధ్యక్షునిగా నియమించేందుకు సహ కరించిన అర్బన్ ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి తోపాటు జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో కృతజ్ఞ తలు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి పాలనలో యువత అభ్యున్నతికి చేస్తున్న సంక్షేమ పథకాలను జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా యువతకు తెలియజేసి 2024 ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్తానాలు మరోమారు గెలిచేలా తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయబోనని ఈ సందర్భంగా తెలి పా రు. వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన ఉమ్మడి మధ న్‌మోహన్‌రెడ్డిని పలువురు నేతలు, సన్నిహితులు కలిసి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు.

ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి

బస్సుడిపోల్లో టూరిజంకి సంబంధించిన సమాచారం ఫోటోలను పెట్టండి

అనంతపురం,

ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

రాయలసీమ బస్టాండ్లలో జిల్లా లోని పుణ్యక్షేత్రాలు కోటలు టూరి స్టు ప్లేస్‌లకు సంబంధించిన సమా చారంతో పాటు వాటి బొమ్మలు బస్సులపై కూ డా వేయాలని ఆర్టిసి రీజనల్ కోఆర్డినే టర్ మంజుళకు అనంతపు రంలోని కార్యాలయంలో రాయలసీమ విమో చన సమితి నాయకులు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా రాయలసీమ విమోచన సమితి అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి మా ట్లాడుతూ.. జిల్లాలోని గుత్తి, గుంతకల్లు, బస్టాండ్లలోని అభివృద్ధి చేసి బస్సులు పెంచాల న్నారు. అలాగే గుత్తి, గుంతకల్లులో డిపో బస్సులపై గుత్తి కోట బొమ్మలు సమాచారాన్ని వేసి ప్రచారంచేయాలన్నారు. అలాగే గుత్తి, గుంత కల్లుమధ్య బస్సులు పెంచాలన్నారు. అన్ని బస్సులు గుత్తి బైపాస్ గుండాకా కుండా ఊర్లలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయల సీమ విమోచన సమితి అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి, మురళీకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిసి రీజనల్ కోఆర్డినేటర్ మం జుళకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా శ్రీదేవి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీమహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా శ్రీదేవిని నియమిస్తూ ఆ పార్టీ అనుబంధ సంఘాల రాష్ట్ర కన్వీ నర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఉత్త ర్వులు జారీ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ పటిష్టత కోసం క్రియా శీలకంగా పనిచేస్తూ ప్రస్తుతం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న శ్రీదేవిని జిల్లా అధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, రాష్ట్ర పార్టీ నేతలకు, సహకరించి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా నేతలకు కృతజ్ఞతలు తెలిజయేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డిమహిళా సంక్షేమ సాధికారత కోసం చేస్తున్న కృషిని మహిళలకు వివరించి రానున్న ఎన్నికల్లో మహిళలంతా వైసిపికి అండగా నిలిచేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి

మంచి పరిపాలణాధ్యక్షులుగా ఖ్యాతి ఘడించిన జే.సి.దివాకర్‌రెడ్డి

- తెలుగుయువత, టిపిడబ్ల్యూ ఆధ్వర్యంలో జే.సి.దివాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జే.సి.దివాకర్‌రెడ్డి జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం.

పామిడి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

రాజకీయాల్లో అపార అనుభవా న్ని ఘడించిన జే.సి.దివాకర్‌రెడ్డి మంచి పరిపాలణాధ్యక్షులుగా ఖ్యా తిని ఘడించారని తాడిపత్రి నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి నారాయణరెడ్డి, టిపిడబ్ల్యూ సభ్యులు సోము, కృష్ణగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగుయువత, టిపిడబ్ల్యూ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక ఎద్దులపల్లిరోడ్డలో రాజకీయ కురువృద్ధుడిగా పేరొందిన తెలుగుదేశం పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యులు జే.సి.దివాకర్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భ ంగా తాడిపత్రి నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి నారాయణ రెడ్డి, టిపిడబ్ల్యూ సభ్యులు సోము, కృష్ణగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అప్పటి కాంగ్రేష్ ప్రభుత్వంలో జే.సి.దివాకర్‌రెడ్డి మంత్రిగా, సిఎల్‌పి ఉపనాయ కుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన శైలిలో వ్యవహరించి రాజకీయ ఉద్దండుడుగా గుర్తింపును పొందారని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం టిడిపిలో చే

04ATP23_04ATP23.qxd 23-02-2023 PM 11:03 Page 1

ప్రజా సమస్యల పరిష్కారం, సాగునీటి రంగంలో విశేష కృషికి ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్‌కు అరుదైన గౌరవం

- మంత్రాలయంలో సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందించిన పీఠాధిపతి

- శ్రీ సుబుధీంద్రతీర్థ శ్రీపాద స్వామిజీ ఆశీర్వచనం పొందిన ఎమ్మెల్యే పయ్యావుల

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఉరవకొండ ఎమ్మెల్యే, ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) ఛైర్మెన్ పయ్యావుల కేశవ్‌కు అరుదైన గౌరవం లభించింది. రాయలసీమ ప్రాంతంలో సాగునీటి వనరుల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అవిరళ కృషి చేశారని కొనియాడుతూ మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందించి గౌరవించింది. కర్నూల్ జిల్లా మంత్రాలయ దివ్యక్షేత్రంలో ఈనెల 21 నుంచి 27 వరకు స్వామివారి 402 వ పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం శ్రీ రాఘవేంద్ర గురు వైభవోత్సవ -2023 కార్యక్రమం జరుగుతుండగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారిని గుర్తించి సత్కరిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మంత్రాలయంలో జరిగిన కార్యక్రమంలో మఠం పీఠా ధిపతులు పరమపూజ్య శ్రీ సుబుధీం ద్రతీర్థ శ్రీపాదుల వారు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందించి అనుగ్రహ ఫలమంత్రాక్షితలతో ఆశీర్వదించారు. అంతకు ముందు ఎమ్మెల్యే ఆలయానికి చేరుకోగానే ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలుకగా ఆయన శ్రీ గురు రాఘ వేంద్రస్వామి వారిని సాంప్రదాయ పద్ధతిలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఎమ్మెల్యేకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. కాగా వైభవోత్సవంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌తోపాటు సుప్రీం కోర్టు న్యాయమూర్తి రామసుబ్రమణ్యం, హైకోర్టు న్యాయమూర్తి రవి, కర్నాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి.దేవేగౌడ సత్కారాలు అందుకున్న వారిలో ఉండటం విశేషం.

పయ్యావుల కేశవ్‌ను సత్కరించి జ్ఞాపికను అందిస్తున్న శ్రీ సుబుధీంద్రతీర్థ స్వామిజీ

పీఠాధిపతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

నిండు గర్భిణీ కుటుంబాన్ని ఊరి నుంచి వెలివేయడం వైసీపీ రాక్షస పాలనకు నిదర్శనం

- మనం ప్రజాస్వామ్యంలోనే జీవిస్తున్నామా లేక.. రాక్షస రాజ్యంలో మనుగడ సాగిస్తున్నామా.. - ధర్నాలో పోలీసు అధికారులను ప్రశ్నించిన కందికుంట

కదిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండల పరిధిలోని కుర్లి గ్రామంలో హరి అనే వ్యక్తి భార్య నిండు గర్భిణీ అని చూడకుండా అతని తల్లితోపాటు కుటుంబ సభ్యులను మొత్తం కుర్లి సర్పంచు భర్త కుర్లి శివారెడ్డి భీభత్స భయానకమైన ధమన కాండను సృష్టించి ఊరి నుంచి వెలివేయడం వైసీపీ రాక్షస పాలనకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ధ్వజమెత్తారు. ఇందులో భాగంగా కుర్లి పంచాయితీకి చెందిన హరి కుటుంబానికి మద్దతుగా గురువారం కదిరి రూరల్ పోలీస్‌స్టేషన్ ముందు కందికుంట ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కంది కుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. కుర్లి గ్రామానికి చెందిన శివారెడ్డి వైసిపి నేత ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి కట్టడాలు కడుతున్నా అధికారులు చోద్యంచూస్తున్నారన్నారు. ప్రశ్నించే అధికారులను సైతం తనదైన శైలిలో భయభ్రాంతులకు గురి చేస్తూ తీవ్రమైన ఒత్తిడిని తీసుకొచ్చి బెంబేలెత్తిస్తున్న శివారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత రాత్రి కుర్లిలో జరిగిన వెనుకబడిన తరగతుల కుటుంబంపై దాడి చేసి నిండు గర్భిణీని గాయపరచడమే కాకుండా వారి పశు సంపదను, ట్రాక్టర్‌ను సైతం లాక్కుని ధమన కాండ సృష్టిస్తే పోలీసు అధికారులు ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిండు గర్భిణీ భర్తపై, తల్లిపై శివారెడ్డి అనుచరులు దౌర్జన్య కాండ చేసి తీవ్రంగా గాయ పరచగా ప్రస్తుతం ఆ గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోందన్నారు. ఇంత అనాగరికంగా వ్యవహరించిన వైసీపీ నేతలపై ఇంత వరకు ఎందుకు కేసులు నమోదు చేయలేదో వివరణ ఇవ్వాలని కదిరి రూరల్ సిఐ శంకర్ నాయక్‌కు కందికుంట అడిగారు. సర్పంచు భర్త శివారెడ్డిపై కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో టీడీపీ నాయకులు రాజశేఖర్‌బాబు, డైమండ్ ఇర్ఫాన్, ఇమ్రాన్, బాబ్‌జాన్, మోపూరుశెట్టి చంద్రశేఖర్, గంగయ్యనాయుడు, రాష్ట్ర మహిళా నాయకురాలు పర్వీన్ భాను, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కదిరి రూరల్ పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట

వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓటుతో ఆశీర్వదించండి - మంత్రి ఉషాశ్రీ చరణ్

ఓటును వేయాలని వేడుకుంటున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో పోటీ చేయనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ వైఎస్ ఆర్‌సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డికి, ఉపా ధ్యా య ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నట్లు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంపై గురువారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మారుతినగర్‌లో 27, 28, 29, 30 వార్డుల పరిధిలోని కౌన్సిలర్ల ఆధ్వర్యంలో గృహ సారథులు, సచివా లయ కన్వీనర్లతో ఎమ్మెల్యే సిద్దారెడ్డి, విటి ఎన్ఆర్ఐ విద్యా సంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వ నాథరెడ్డిలు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహ న్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ తరుపున పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వెన్న పూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా రామచంద్రారెడ్డిలు, నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందన్నారు. కావున వైకాపా తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును ఓటర్ల చేత వేయించే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో సమిష్టిగా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు.

నారా లోకేష్ పాదయాత్రలో బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

టిడిపి యువనాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 25వ రోజు యువగళం పాదయాత్రలో నారా లో కేష్‌తో కలిసి బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు.

నారా లో కేష్‌తో కలిసి పాదయాత్రలో బండారు శ్రావణిశ్రీ

ఈ బస్టాండ్ పునరుద్ధరించబడేనా....?

- ప్రజల ఆస్తులు పాడైపోతున్నా పట్టించుకోని ప్రభుత్వం

- పదేళ్ళ నుంచి శిథిలమౌతున్నా అభివృద్ధి చేయని ఆర్టీసి

నల్లమాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

లక్షల రుపాయిలు ఖర్చుపెట్టి ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం నిర్మించిన ప్రజా ఆస్తులు అధికారుల నిర్లక్ష్యంతో పాడైపోతున్నాయి. ఇక ఆర్టీసీ బసాండ్‌ల సంగతైతే సరేసరి! 1990లో దివంగత మంత్రి అగిశం వీరప్ప చేతులమీదుగా ప్రారం భమైన ఆర్టీసీ బస్టాండు కొద్దికాలం పాటు ప్రయాణీకులతో రద్దీగా ఉండేది. నూతనంగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లాకు కదిరి డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలు పుట్టపర్తికి వెళ్ళాలంటే నల్లమాడ మీదుగా ప్రయాణించాలి. జిల్లా ఏర్పడిన తర్వాత నల్లమాడ మీదుగా బస్సు సర్వీసులు పెంచారు కానీ, బస్టాండ్ కూడలీ నుంచి కేవలం వందమీటర్లు దూరంలో ఉన్నా ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను బస్టాండ్‌లోకి నడపకుండా నేరుగా ప్రధానరహదారి నుంచే వెళుతుండడంతో ప్రయాణీకులు ప్రధాన కూడలీ వద్ద నిలుచుకొని బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోందని ప్రయాణీకులు ఆవేదన చెందుతున్నారు. ప్రధాన రహదారిలో బస్సులు ఆగినప్పుడు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం జగుగుతోందని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఒక్కొక్క సారి 108 వామనాలు వెళ్తున్నా ట్రాఫిక్‌కు నియంత్రిచే అధికారులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని 108 డ్రైవర్లు పేర్కొన్నారు. మరోవైపు ప్రైవేటు వాహన దారులు ఇదే అద నుగా భావించి ఎప్పటికప్పుడు ప్రయాణీకులను అక్రమంగా తరలిస్తూ ఆర్టీసీకి గండికొడుతున్నారు. ప్రధానరహదారికి ఆర్టీసీబస్టాండ్‌కు కేవలం వందమీటర్లు దూరం ఉన్నా బస్సులను బస్టాండువద్దకు ఎందుకు నడపరో అర్థంకాని పరిస్థితిగా ఉందని, బస్సులను ఆర్టీసీబస్టాండ్‌వద్దకు నడిపి ఉంటే లక్షలరుపాయల విలువచేసే ఆర్టీసీబస్టాండ్ ఇలా శిథిలమయ్యే దికాదని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై ఆర్టీసీ డ్రైవర్లు స్పం దిస్తూ ప్రైవేటువాహనదారులు సర్కిల్‌వద్దనే ప్రయాణికులను ఎక్కించుకొని పోతుండడంతో బస్సులను ఆర్టీసీబస్టాండ్ వద్దకు నడపలేకపోతున్నా మన్నారు. గత కొన్నేళ్ల నుంచి బస్టాండ్‌లోకి బస్సులు నడపకుండా ఆర్టీసీ వారు చోద్యం చూస్తుండడంతో బస్టాండ్‌లో ఉన్న విలువైన బండలు, దుకా ణాల స్వెట్టర్లు, తలుపులు, కిటికీలు చోరీకి గురవుతున్నాయి. అంతేకాకుండ బస్టాండ్ ప్రాంగణంలో ప్రైవేటు వ్యక్తులు రేకులు షెడ్లు వేసుకని వ్యాపారాలు చేసుకుంటున్నా ఆర్టీసీ అధికారులు ఛోద్యం చూస్తున్నారు. ఈ విషయంపై ఆర్టీసీ అధికారులకు పలువురు ఫిర్యాదు చేసినా వారు నిమ్మకునీ రెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు, ఆర్టీసీ అధికారులు ప్రైవేటు వాహనాలను కట్టడిచేసి ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను బస్టాండ్‌కు నడిపించి పాడైపోతున్న ఆర్టీసిబస్టాండును పునరుద్ధరించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

శిథిలవస్థకు చేరుకొన్న ఆర్టీసీ బస్టాండ్

బస్టాండ్ ప్రాంగణంలో అక్రమంగా రేకుల షెడ్లను వేసుకున్న ప్రైవేటు వ్యక్తులు

సజ్జల చేతులు మీదుగా జడ్పి చైర్మన్ కూతురు పాటల సీడీ ఆవిష్కరణ

పాటల సీడీని ఆవిష్కరిస్తున్న సజ్జల రామకృష్ణరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ కుమార్తె చిన్నారి కుమారి చేతన పా టల సీడీని రాష్ట్ర ప్రభుత్వ సలహాదా రులు సజ్జల రామకృష్ణారెడ్డి చేతులు మీదుగా గురువారం ఆవిష్కరించా రు. విజయవాడలోని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణరెడ్డి కార్యాలయంలో పాటల సీడీని ఆవిష్కరించారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజ మ్మ కుమార్తె చిన్నారి చేతన పాడిన జయహో జగనన్న, ఇప్పు డైనా.. ఇంకెప్పుడైనా.. మన ఆం ధ్ర సీఎం మన జగనన్న అనే పాటను లాంఛనంగా ప్రారంభించారు. గతంలో కూడా కుమారి చేతన అనేక పాటలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపైనే కాకుండా పాత్రికేయుల కష్టాలపైన, సామాజిక అంశాలపైన పాడిన పాటలు ప్రజా మన్ననలు చూరగొన్నాయి. అదే బాటలోనే నూతనంగా ఆవిష్కరించిన పాటకూడా చేరుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ దంపతులు పాల్గొన్నారు.

దాదులూరు పోతులయ్య స్వామికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పరిటాలసునీత

స్వామి పూజలో పాల్గొన్న పరనిటాల సునీత

కనగానపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని దాదులూ రు గ్రామంలో ప్రసిద్ధి ఆలయం దాదులూరు పోతులయ్య స్వామి జాతరలో భాగంగా గురువారం మాజీ మంత్రి పరిటాల సునీత, కోడలు శ్రీరామ్ భార్య పరిటాల జా ఒన పోతులయ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వారు ఆమెకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ యాతం పోతులయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకొరకు డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీ సత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:

పట్టభద్రులు, ఉపా ధ్యాయుల స్థానిక సంస్థల ఎన్ని కల నిర్వాహణ కొరకు డిస్ట్రి బ్యూషన్‌కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పా టు చేసినట్లు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఇందులో భాగంగా పట్ట భద్రుల నియోజకవర్గంకు సంబంధించి పుట్టపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ కేంద్రాన్ని, స్టోర్, స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల నియోజకవర్గానికి సంబంధించి పుట్టపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబూషన్ కేంద్రాన్ని రిసెప్షన్ కేంద్రాన్ని, స్ట్రోర్స్‌రూమ్, ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఆశించిన ప్రగతి సాధించలేక...

నీరుగారుతున్న పథకం లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) జరుగుతున్న అవకతవకలపై క్షుణ్ణంగా విచారించి గుర్తించాల్సిన సామాజిక తనిఖీ బృందాలు మాత్రం ప్రతిసారి ఏదో వచ్చాం.. చూశాం.. చేశాం.. వెళ్ళాం.. అన్నట్లు వ్యవహరిస్తూ ఓపెన్‌ఫోరంలో కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా అవినీతి నామమాత్రమే జరిగిందని వెల్లడిస్తున్నాయని ఫలితంగా సామాజిక తనిఖీ బృందాలకు పరిశీలన సమయంలో చేస్తున్న ఖర్చు బూడిదలో పోసిన పన్నీరులా మారిపోయి ప్రభుత్వ ధనం వృధాగా మారుతోందన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. పామిడి మండలంలో జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకం విభాగం అస్థవ్యస్థంగా మారిపోయిందని ఉపాధి పనులు దొరకక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ఉద్యోగులు ఎవరికి వారే యమునా తీరుగా వ్యవహరిస్తుండటంతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న తయారైందని పలువురు వాఖ్యానిస్తున్నారు.

అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో మొక్కలు లేకున్నప్పటికీ బిల్లులు : మండల పరిదిలోని వివిధ గ్రామపంచాయతీల్లో అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో అనేక అవకతవకలు జరిగాయని ఫీల్డులో అసలు మొక్కలు లేకున్నప్పటికీ బిల్లులను మంజూరు చేశారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2022-23 సంవత్సరానికి జి.కొట్టాల గ్రామపంచాయతీలో ఎస్టిమేషన్ ద్వార 800 మొక్కలు చూపించిన అధికారులు 2 నెలల అనంతరం ఫీల్టులో 150 మొక్కలే ఉన్నప్పటికీ 800 మొక్కలు ఉన్నట్టు బిల్లు చేయగా మరో గ్రామపంచాయతీలో ఏకంగా వాలంటరీ పేరు మీద బిల్లు మంజూరైందని నీలూరు, వంకరాజుకాల్వ, ఖాదర్‌పేట, కట్టకిందపల్లి, ఎదురూరు ఇతరత్ర గ్రామపంచాయతీల్లో సైతం ఇదే తరహాలో బిల్లులు మంజూరు చేశారని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం ద్వార నిజానిజాలు బహిర్గతం అవుతాయన్నది పలువురి వాదన.

ఎంపిడిఓ లాగిన్‌లో ఫేక్ జాబ్‌కార్డులు..? జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకం వ్యవహారం అంతా ఎంపిడిఓ ఆదీనంలోనే నడుస్తోందన్నది జగమెరిగిన సత్యం. ఇటీవల కాలంలో సాక్షాత్తు ఎంపిడిఓ లాగిన్‌లో జి.కొట్టాల, కాళాపురం గ్రామాలకు సంబదించి ఫేక్ జాబ్‌కార్డులు నమోదవ్వగా ఒక్కో జాబ్‌కార్డుకు రూ.1500 చొప్పున దండుకున్నారని కార్యాలయ వర్గాలు గుసుగుసలాడుతుండటం గమనార్హం. మరి ఎంపిడిఓకు తెలిసే ఆయన లాగిన్‌లో జాబ్‌కార్డుల నమోదు జరిగిందా.. లేక కంప్యూటర్ ఆపరేటర్, ఫీల్డు, టెక్నికల్ అసిస్టెంట్స్ కలిసి ఈ తతంగాన్ని ముగించి జాబ్‌కార్డులు పొందిన వారి నుండి డబ్బులను దండుకున్నారా.. అన్నది తెలియాల్సి వుంది.

ఎవరికి వారే యమునాతీరే : జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకం విభాగంలో పర్యవేక్షణాధికారి, ఉద్యోగులు, టిఏలు, ఎఫ్ఏలు ఎవరికి వారే యమునా తీరు అన్న చందంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో కండ్లపల్లికి సంబందించి ఒక ఐడిలో టెక్నికల్ అసిస్టెంట్ తప్పిదం కొట్టొచ్చినట్లు కనిపించింది. ఈ వ్యవహా రంలో ఫార్మర్ చీనిచెట్టు కావాలని అడుగగా ఎస్టిమేట్‌లో మామిచెట్టుగా నమోదవ్వటం వివాదస్పదం కావటమే అందుకు నిదర్శనం. ఇదేక్రమంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఫీల్డుఅసిస్టెంట్స్ పూర్తిగా రాజకీయ నేపద్యం నుండి నియామకం అయినవారే కావటం కారణంగా ఉద్యోగులు ఫీల్డుఅసిస్టెంట్స్ మద్య సమన్వయం కొరవడింది. అంతా మా ఇష్టం మేము చెప్పినట్లే నడుచుకోవాలి.. బిల్లులు చేయాలని ఉద్యోగుల పట్ల ఫీల్డుఅసిస్టెంట్ దురుసుగా వ్యవహరి స్తున్నారని ఇటీవల మండల పరిషత్ కార్యాలయం నందు ఉద్యోగులు ఫీల్డుఅసిసెంట్ టెక్నికల్ అసిస్టెంట్ మద్య ఘర్షణ చోటుచేసుకుని ఒకరిపై మరొకరు దాడులకు పాల్పడటమే ఇందుకు ఉదహారణగా చెప్పవచ్చు. ఈసంఘటనపై నిజానిజాలను విచారించకుండానే అధికారులు, టెక్నికల్, ఫీల్డుఅసిస్టెంట్స్ ఉద్యోగికి వ్యతిరేకంగా ఉన్నతాధికారులకు నివేదికను పంపించి సదరు ఉద్యోగిని మరోచోటికి బదిలీ చేయించినట్టు కార్యాలయ వర్గాలు వాఖ్యానిస్తుండటం గమనించదగ్గ విషయం. బదిలీ అయిన ఉద్యోగి ఇక్కడుంటే జరుగుతున్న వ్యవహారాలన్ని బహిర్గతం అవుతాయన్న ఉద్దేశ్యంతో ఓ పథకం ప్రకారం ఫీల్డు, టెక్నికల్ అసిస్టెంట్ ఆయనను రెచ్చగొట్టి ఘర్షణకు కారణం అయ్యారని జరిగిన సంఘటనపై కనీసం విచారణ చేపట్టకుండానే అధికారి ఉన్నతాధికారులకు నివేదికను పంపటం అందులో బాగమేనని లేకపోతే జరుగుతున్న వ్యవహారాలన్నింటికీ కారణమవుతున్న ఫీల్డు, టెక్నికల్ అసిస్టెంట్స్‌పై విచారించి చర్యలకు ఉపక్రమించకుండానే కేవటం ఒక ఉద్యోగిని మాత్రమే బాద్యుడిని చేసి బదిలీ చేయించటం ఎంతవరకూ సమంజసమని కొంతమంది ఫీల్డుఅసిస్టెంట్స్ అంతర్గతంగా మదనపడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పామిడి జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకం విభాగంలో జరుగుతున్న వ్యవహారాలపై దృష్టిని సారించి వివిధ గ్రామపంచాయతీల్లో మొక్కలు లేకున్నప్పటికీ మొక్కలున్నట్లు బిల్లులు మంజూరు చేసుకోవటం, ఎంపిడిఓ లాగన్‌లో ఫేక్ జాబ్‌కార్డుల నమోదు కావటంపై విచారణ జరిపించి బాద్యులపై చర్యలు తీసుకుని పథకం లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఎంతైనావుంది.

పోరాట యోధుడు రాకెట్ల తిమ్మారెడ్డి

(మొదటి పేజీ తరువాయి) ఉపయోగించుకున్నారు. ఆ సమయంలోనే వామపక్ష ఉద్యమంలో ఎస్కేయూ లాసెట్ ప్రొఫెసర్ పుల్లారెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి, చింతా గోపాల్‌రెడ్డి, విశాలాంధ్ర ఈశ్వర్‌రెడ్డి తదితరులు వామపక్ష ఉద్యమంలో పని చేసి జిల్లా సమస్యలపై కీలకంగా పనిచేశారు. ఈ విధంగా వామపక్ష ఉద్యమం బలపడేందుకు యువకుల్లో వామపక్ష భావాలు పెంపొందించేందుకు అప్పట్లో రాకెట్ల తిమ్మారెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివని ఆయన సన్నిహితులు అభిప్రాయ పడుతున్నారు.

జర్నలిస్టుగా రాణించిన రాకెట్ల తిమ్మారెడ్డి : అనంతపురం జిల్లాలో కరువు విలయ తాండవం చేస్తుండటం, పేదల సమస్యలు తీరకపోవడం, తాగునీటి ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉండటం. తదితర కారణాల వల్ల వ్యక్తిగా పోరాడటం కంటే ఒక పత్రికలో జర్నలిస్టుగా చేరి ఇంకా సమాజ అభివృద్ధికి, రాయలసీమ, అనంతపురం జిల్లా అభివృద్ధికి పాటు పడవచ్చని వై.తిమ్మారెడ్డి భావించారు. అందులో భాగంగా 1980లో బెంగుళూరులో ఆంధ్రప్రభలో సబ్ ఎడిటర్‌గా పని చేశారు. అప్పటి నుంచి దశాబ్ద కాలం పాటు జర్నలిస్టుగా పనిచేసి రాయలసీమ ముఖ్యంగా అనంతపురం సమస్యలపై రచనల ద్వారా ప్రభుత్వాన్ని అధికారులను, ఎండగట్టారని ఇప్పటికీ చెబుతుంటారు. అప్పట్లో ఆంధ్రప్రభకు ఉరవకొండ ప్రాంతానికి కొత్తూరు పుల్లయ్య ఎడిటర్‌గా నందూరి పార్థసారథి న్యూస్ ఎడిటర్‌గా ఉండేవారు. ఆ సమయంలో తిమ్మారెడ్డితో కలిసి సీనియర్ జర్నలిస్టు దామోదర్ ప్రసాద్ కూడా ఆంధ్రప్రభలో పని చేశారు. డి.శ్రీనాథ్‌రెడ్డి (మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్), వసంత లక్ష్మి (మహిళా జర్నలిస్టు), దుర్గా ప్రసాద్ (సీనియర్ జర్నలిస్టు) లాంటి వారితో కలిసి పత్రికల్లో పని చేశారు. సీనియర్ జర్నలిస్టు యాగాటి కాశిపతి అనంతపురంలో యుఎన్ఐ రిపోర్టర్‌గా ఉండేవారు. అలాంటి వారు పత్రికల్లో ఉంటే అనంతపురం సమస్యల కోసం పోరాడుతారని భావించి కాశిపతి ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో చేరే విధంగా రాకెట్ల తిమ్మారెడ్డిని ప్రోత్సహించినట్లు చెబుతుంటారు. అప్పట్లో అనంతపురంలో సీనియర్ జర్నలిస్టులు సంకు విశ్వేశ్వరరావు, నరసింహారెడ్డి లాంటి సీనియర్ జర్నలిస్టులతో కలిసి జిల్లా సమస్యలపై తనదైన శైలిలో రాకెట్ల తిమ్మారెడ్డి గట్టి ప్రయత్నం చేశారన్న అభిప్రాయం ఉంది. అనంతపురం జిల్లాలో సీనియర్ జర్నలిస్టులు చక్రాల విశ్వనాథ్, ఎస్.ఆజాద్, టి.సాయినాథ్, మల్లికార్జున, రామాంజినేయులు, కులశేఖర్‌రెడ్డి, మైనా స్వామి లాంటి ఎందరో జర్నలిజంలో వివిధ పత్రాకల్లో చేరడానికి తిమ్మారెడ్డి కృషి చేశారని చెప్పవచ్చు. రాకెట్ల తిమ్మారెడ్డితో కలిసి పని చేసిన కొందరు సీనియర్ జర్నలిస్టుల అభిప్రాయాలు కింది విధంగా ఉన్నాయి.

అందరినీ దగ్గరకు తీసుకునే వ్యక్తిత్వం : పి.సాయినాథ్

జర్నలిస్టు రాకెట్ల తిమ్మారెడ్డి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి. కార్యదీక్ష పరుడు. ఆత్మ బంధువు. అందరినీ దగ్గరకి తీసుకుని మాట్లాడించి వారిని ప్రోత్సహించే వ్యక్తి అని సీనియర్ జర్నలిస్టు సాయినాథ్ అభిప్రాయ పడ్డారు. తిమ్మారెడ్డి ధైరశాలి అని, పేదల పక్షపాతి ని అభిప్రాయ పడ్డారు. అవసరమైతే సాయం చేసే వ్యక్తిత్వం కూడా అప్పట్లో తిమ్మారెడ్డిలో ఉండేది. నేను సిపిఐ పార్టీలో ఫుల్ టైమ్ వర్కర్‌గా పనిచేశాను. ఆ సమయంల